

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శనివారం 8 ఆగస్టు 2026 పేజీలు : 8

## భక్తజనసంద్రమైన
# సదాశివపేట!

- అర్ధరాత్రి నుంచి అంగరంగ వైభవంగా దుర్గమ్మ మహాజాతర
- పోతురాజు విన్యాసాలు.. డప్పుచప్పుళ్లతో హోరెత్తిన పట్టణం
- కల్లుపోతు, పచ్చికుండ బోనాల ఊరేగింపులకు భారీగా తరలివచ్చిన భక్తులు



## ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే
# ప్రభుత్వ లక్ష్యం

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేయాలి

...రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ




**సంగారెడ్డి ప్రజా జ్యోతి ఆగస్టు 07:-**

జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలతో పాటు విద్య, తాగునీరు, వ్యవసాయం, రెవెన్యూ, మహిళా శిశు సంక్షేమం తదితర రంగాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి, వాటి ఫలాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ - మిగతా3లో

## కేసీఆర్ నాయకత్వమే
# తెలంగాణకు భరోసా

రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. కేసీఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయం”

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి.

సుత్తారిపల్లి నుంచి బీఆర్ఎస్ శ్రేణుల భారీ రాక.






# వరికి జీవబలం..
# నేలకు ఆరోగ్యబలం!

- పిఎస్ బి, ట్రైకోడెర్మా విరిడే వినియోగంపై క్షేత్ర ప్రదర్శన
- సాగు ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచన

# ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్యం, విద్య, సాగునీరు, తాగునీరు, వ్యవసాయం, రెవెన్యూ, మహిళా శిశు సంక్షేమ శాఖలకు సంబంధించి జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వాటి పురోగతి, క్షేత్రస్థాయిలో పరిస్థితులు, తదితర అంశాలపై శాఖల వారీగా మంత్రి సమగ్రంగా సమీక్షించారు. జిల్లాలో వైద్య, ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడానికి చేపడుతున్న చర్యలపై మంత్రి సమీక్షించారు. జోగిపేట ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహించాల్సిన డ్యూటీ డాక్టర్ స్థానంలో మరో నకిలీ వ్యక్తి డాక్టర్‌గా విధులు నిర్వహించిన ఘటనపై మంత్రి దామోదర్ రాజనర్సింహ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రుల్లో వైద్యుల హాజరు, విధుల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని

డి సి హెచ్ ఎస్ , ఆసుపత్రి సూపరింటెండెంట్‌లను ఆదేశించారు.

కంకోల్, సింగితం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని, బర్దిపూర్, సుల్తాన్‌పూర్, నేరడిగుంట పీహెచ్ సి భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా తదితర వ్యాధుల నమోదైన కేసుల వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, వైద్య పరికరాలు, ఇతర మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.

సంగారెడ్డి నర్సింగ్ కళాశాల, పటాన్‌చెరు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, జహీరాబాద్ ఎం సి హెచ్ లనుత్వరలో ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు. సంగారెడ్డి జి జి హెచ్ లో అవసరమైన ఎక్విప్మెంట్, మందులు అందుబాటులో ఉండాలని, నిరంతరం పర్యవేక్షించాలని జి జి హెచ్ సూపరింటెండెంట్ కు సూచించారు.

విద్యా రంగంలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు.కేజీబీవీ లు, మోడల్ స్కూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని మంత్రి ఆదేశించారు.

పి హెచ్ సి లు,అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కె జి బి విలు,మోడల్ స్కూళ్లు, జడ్ పి హెచ్ ఎస్ లలో త్రాగునీరు, డ్రైనేజీ, మరుగుదొడ్ల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన పనులను పూర్తి చేయాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు.

జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి విద్యార్థులు ఆహ్లాద వాతావరణంలో చదువు కునేలా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.

హాస్టళ్లకు సంబంధించి ప్రస్తుతం అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

కొత్త రేషన్ కార్డుల జారీ అంశంపై మంత్రి సమీక్షస్తూ,ఈ నెల 15న ముఖ్యమంత్రి గౌ.రేవంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలో తాగునీటి సరఫరా పరిస్థితిపై మంత్రి సమీక్షిస్తు మంజీర, సింగూరు ప్రాజెక్టుల్లో ప్రస్తుత నీటి మట్టాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బోరంచ, భూసారెడ్డిపల్లి ఇంటెక్ వెల్ల ద్వారా జరుగుతున్న నీటి సరఫరాపై కూడా మంత్రి వివరాలు తెలుసుకున్నారు.

జిల్లాలో ప్రస్తుత తాగునీటి సరఫరా పరిస్థితిని వాస్తవికంగా అంచనా వేసి, జిల్లాలో సరిపడు వర్షాలు పడని పక్షంలో రానున్న రోజుల్లో ఎదురయ్యే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికతో ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు మంత్రి సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, సంబంధిత శాఖల అధికారులు,రెవెన్యూ డివిజనల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెత్తకు చెక్.. పరిశుభ్రతకు శ్రీకారం!

**బొమ్మారెడ్డిగూడెంలో తడి, పొడి చెత్తపై ప్రత్యేక కార్యాచరణ**

**పరిశుభ్ర గ్రామ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యానికి పిలుపు**

**అందోల్, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి):** గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలకు ప్రధాన కారణంగా మారుతున్న చెత్త నిర్వహణపై బొమ్మారెడ్డిగూడెం గ్రామపంచాయతీ దృష్టి సారించింది. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా.. ఇంటి నుంచే తడి, పొడి చెత్తను వేరు చేసి సేకరణ వాహనానికి అందించే విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టింది.

**చెత్త కలిస్తే.. సమస్యలు తప్పవు**

ఇంటి నుంచి వచ్చే ఆహార వ్యర్థాలు, కూరగాయలు, పండ్లు, ఆకులు వంటి తడి చెత్తను ప్లాస్టిక్, కాగితాలు, సీసాలు, గాజు, ఇనుము తదితర పొడి చెత్తతో కలపడం వల్ల చెత్త నిర్వహణ క్లిష్టంగా మారుతుంది. దుర్వాసనతో పాటు ఈగలు, దోమలు పెరిగే అవకాశం ఉంటుంది. దీంతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని పంచాయతీ ప్రజలకు వివరించింది. తడి చెత్తను వేరు చేస్తే సేంద్రియ ఎరువుగా వినియోగించుకునే అవకాశం ఉంది. పొడి చెత్తను రీసైక్లింగ్‌కు తరలించడం ద్వారా వ్యర్థాలను తగ్గించవచ్చు. అంటే చెత్తను భారంగా కాకుండా.. ఉపయోగకరమైన వనరుగా మార్చుకునే అవకాశం ఉందని అవగాహన కల్పించారు.

**స్వయంగా పరిశీలించిన సర్పంచ్**

గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ స్వయంగా చెత్త ట్రాక్టర్ నడుపుతూ



ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ విధానాన్ని పరిశీలించారు. తడి, పొడి చెత్తను వేర్వేరు బుట్టల్లో వేసి పంచాయతీ సిబ్బందికి అందించాలని సూచించారు. మైక్ ద్వారా కూడా గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

గ్రామ పరిశుభ్రతకు కేవలం పంచాయతీ సిబ్బంది కృషి సరిపోదని, ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సర్పంచ్ జైపాల్ నాయక్ కోరారు. ప్రతి ఇంటి నుంచి చెత్తను వేరు చేసి అందించే అలవాటు ఏర్పడితే.. పరిశుభ్రమైన గ్రామ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

## మార్డి పెద్ద చెరువు నిండు కుండలా.. అలుగు పారడంతో రైతుల్లో ఆనందం



**కల్హేర్, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** కల్హేర్ మండలంలోని మార్డి గ్రామ పెద్ద చెరువు శుక్రవారం ఉదయం నిండు కుండలా నిండి అలుగు పారింది. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు చేరడంతో చెరువు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుని అలుగు పారడం ప్రారంభమైంది. చెరువు నిండటంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. ఈ ఏడాది సాగు పంటలకు అవసరమైన నీటి కొరత ఉండదని, పంటలు సమృద్ధిగా పండే అవకాశం ఉందని స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. చెరువు నిండడంతో భూగర్భ జలాలు కూడా పెరిగి వ్యవసాయానికి మరింత మేలు జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## సిరిపుర పాఠశాలలను సందర్శించిన బృందం




హత్నూర 7ఆగష్టు 7 (ప్రజాజ్యోతి) వన్ స్కూల్ ఎట్ట టైం బృందం గతంలో సిరిపుర,ఇస్మాల్లంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు గదులు నిర్మించిన సంస్థ ప్రస్తుతం దౌల్తాబాద్ లో నిర్మిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ఈరోజు సిరిపుర ఉన్నత పాఠశాలలను మేద్వాన్ డైరెక్టర్ హెచ్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఓ షాట్ ప్రతినిధులు శ్రీ నరసింహారావు మరియు శ్రీనివాస రెడ్డి బృందం పాఠశాలలను సందర్శించి పాఠశాలలకు అవసరమైన మౌలిక వస్తువులను సమకూర్చడానికి ప్రతిపాదనలను పంపించడానికి ఈ మూడు పాఠశాలలను సందర్శించి పాఠశాలలకు అవసరమైన వసతులను సమకూర్చడానికి పాఠశాలలను సందర్శించడం జరిగింది ఈ భవన నిర్మాణం జరిగి రెండు సంవత్సరాలయింది మళ్లీ పెయింట్ వేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిరిపురం ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి మంజుల ఇస్మాయిల్ ఖాన్ పేట్ ప్రధానోపాధ్యాయులు సత్తుగొండ దౌల్తాబాద్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ, కందప్ప సిరిపురం మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది

# వరికి జీవబలం.. నేలకు ఆరోగ్యబలం!

**అందోల్, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి):** రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో.. సాగు ఖర్చులు తగ్గించడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు జీవ ఆధారిత సాగు పద్ధతుల వైపు రైతులను మళ్లించేందుకు వ్యవసాయ శాఖ చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా వట్‌పల్లి మండలం ఖాదిరాబాద్ గ్రామంలో వరి పంటలో పిఎస్ బి, ట్రైకోడెర్మా విరిడే వినియోగం, నీమాస్త్రం తయారీ విధానంపై రైతులకు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.

ఫాస్ఫరస్‌ను అందుబాటులోకి తెచ్చే పిఎస్ బి

పంట ఎదుగుదలకు అవసరమైన ఫాస్ఫరస్ నేలలో ఉన్నప్పటికీ.. కొంత భాగం మొక్కలకు నేరుగా అందుబాటులో ఉండదని అధికారులు తెలిపారు. ఫాస్ఫేట్ సాల్యుబిలైజింగ్ బ్యాక్టీరియా (పిఎస్ బి) నేలలోని అందుబాటులో లేని ఫాస్ఫరస్‌ను మొక్కలకు అందుబాటులోకి తీసుకురావడంలో సహాయపడుతుందని వివరించారు. దీంతో పంటకు పోషకాల వినియోగ సామర్థ్యం మెరుగుపడే అవకాశం ఉంటుందని సూచించారు.

**నేల తెగుళ్లకు ట్రైకోడెర్మా విరిడే**

వరి పంటలో నేల ద్వారా సంక్రమించే పలు శిలీంధ్ర తెగుళ్ల నియంత్రణలో ట్రైకోడెర్మా విరిడే జీవ నియంత్రణ కారకంగా ఉపయోగపడుతుందని అధికారులు వివరించారు. విత్తన శుద్ధి, నేలలో వినియోగించే విధానాలను క్షేత్రస్థాయిలో రైతులకు ప్రదర్శించి చూపించారు.

నీమాస్త్రంతో నేలకు మేలు

నీమాస్త్రం తయారీ విధానాన్ని కూడా రైతులకు వివరించారు. జీవ



ఆధారిత పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా నేలలో సూక్ష్మజీవుల కార్యకలాపాలకు అనుకూల వాతావరణం ఏర్పడటంతో పాటు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని సూచించారు. ఆరోగ్యకరమైన సాగు

రసాయన ఎరువులు, పురుగుమందులపై పూర్తిగా ఆధారపడకుండా అందుబాటులో ఉన్న జీవ ఆధారిత పద్ధతులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. దీంతో సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు దీర్ఘకాలంలో నేల సారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.

ఈ క్షేత్ర ప్రదర్శనలో వట్‌పల్లి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి పరిమళ, కృషి సఖీలు సురేఖ, అనురాధతో పాటు ఖాదిరాబాద్ గ్రామానికి చెందిన వరి రైతులు పాల్గొన్నారు.

# తాలెల్మలో భక్తిశ్రద్ధలతో ముదిరాజ్ బోనాల జాతర





గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు..

పాడిపంటలు సమృద్ధిగా పండాలని వేడుకోలు

భారీగా తరలివచ్చిన ముదిరాజ్ కులబాంధవులు, గ్రామస్తులు

**అందోల్, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి):** తాలెల్మ గ్రామంలో ముదిరాజ్ కులబాంధవుల ఆధ్వర్యంలో బోనాల జాతరను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనా లు సమర్పిస్తూ గ్రామ ప్రజలు తమ మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు చప్పుళ్లు, భక్తుల సందడితో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

**పాడిపంటలు సమృద్ధిగా పండాలని..**

బోనాల ఉత్సవంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు పి. నారాయణ ముదిరాజ్, మాజీ సర్పంచ్ లింగాగౌడ్ పాల్గొని గ్రామదేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, రైతులు పండించిన పంటలు ఎలాంటి ఆటంకాలు లేకుండా చేతికందాలని అమ్మవారిని ప్రార్థించారు. రైతాంగం, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

**ఐక్యతకు ప్రతీకగా బోనాల జాతర**

బోనాల పండుగ గ్రామీణ సంప్రదాయాలు, ఆచారాలను ప్రతిబింబించే వేడుకగా కొనసాగుతోంది. ముదిరాజ్ కులబాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామదేవతల ఆశీస్సులతో గ్రామంలో సుఖశాంతులు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని భక్తులు కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో బోయిని సత్యంతో పాటు ముదిరాజ్ సంఘం సభ్యులు, మహిళలు, యువత, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు.

## ఘనంగా దిడిగి గ్రామంలో పోచమ్మ అమ్మవారి బోనాలు

**హాజరై అమ్మవారిని దర్శించుకున్న జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నరసింహారెడ్డి**



**జహీరాబాద్, ఆగస్టు 07(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ జహీరాబాద్ మండల దిడిగి గ్రామంలో పోచమ్మ అమ్మవారి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు గ్రామస్తులు సమస్త మానవ లోకంపై అందరిపై ఆశీస్సులు ఉండాలని వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని రైతులు సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జగదంబ సోమశేఖర్ ఏఎంసీ డైరెక్టర్ మల్లారెడ్డి డిప్యూటీ సర్పంచ్ సురేష్ కుమార్ జి రాములు వీరన్న టేకూరి రవి గ్రామ పెద్దలు నిర్వాహకులు వినోద్ పాండు భ క్కన నర్సింలు గోపాల్ ఊరడి నరసింహులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న

**మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్**



**జహీరాబాద్, ఆగస్టు 07(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ మండల పరిధిలోని మొగుడం పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీ.. రేణుక ఎల్లమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్నా మాజీ మంత్రివర్యులు, జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్. అనంతరం మొగుడంపల్లి శ్రీ..రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో ఉండాలని, అమ్మవారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ, ప్రజలంతా భక్తిశ్రద్ధలతో పండు గను జరుపుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పవన్ రాథోడ్, హుగ్గేల్లి రాములు, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు నరేశ్ గౌడ్, మొగుడంపల్లి మాజీ మండల అధ్యక్షులుమాక్సూద్ అహ్మద్, సర్పంచులు రాజు, ప్రేమ్ రాథోడ్, సుభాష్ జాదవ్, మాజీ ఎంపీటీసీ అశోక్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ ఖాజా, కాంగ్రెస్ నాయ కులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# భక్తజనసంద్రమైన సదాశివపేట!





**సంగారెడ్డి, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి) స్టాఫ్ రిపోర్టర్ ఎర్ర వీరేందర్ గౌడ్**



శక్తి స్వరూపిణి దుర్గమ్మ అమ్మవారి దర్శనం కోసం భక్తులు పోటెత్తడంతో సదాశివపేట పట్టణం భక్తిభావంతో పులకించింది. వందల ఏళ్ల చరిత్ర కలిగిన దుర్గమ్మ ఆలయంలో ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన మహాజాతర ఘట్టాలు కన్నులపండువగా సాగాయి. అర్ధరాత్రి నుంచే ఆలయం పరిసరాలు భక్తులతో కిటకిటలాడగా.. డప్పుచప్పుళ్లు, యువకుల కేరింతలు, పోతురాజు విన్యాసాలతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.

**బోనాలతో తరలివచ్చిన భక్తులు**

ఆషాఢ మాసం ప్రారంభం నుంచి కొనసాగిన దుర్గమ్మ జాతర ఉత్సవాలు మహాజాతరతో ముగిశాయి. పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. బోనాలు, పిండి వంటలు, నైవేద్యాలు, పట్టు వస్త్రాలు, బంగారు, వెండి ఆభరణాలను అమ్మవారికి సమర్పించారు.

**పోతురాజు విన్యాసాలతో హోరెత్తిన జాతర**

మహాజాతరలో భాగంగా నిర్వహించిన కల్లుపోతు, పచ్చికుండ బోనాల ఊరేగింపులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారీ సంఖ్యలో భక్తులు ఊరేగింపుల్లో పాల్గొని అమ్మవారికి జయజయధ్వానాలు పలికారు. పోతురాజు విన్యాసాలు, డప్పుల మోతతో జాతర ప్రాంగణం మార్మోగింది. భక్తులు, యువత ఉత్సాహంగా పాల్గొనడంతో వేడుకలు మరింత శోభాయమానంగా సాగాయి.

**రంగమెక్కిన పోతురాజు, నదర్ లింగమయ్య**

దుర్గమ్మ ఆలయం ముందు నిర్వహించిన సంప్రదాయ జాతర ఘట్టాల్లో పోతురాజు, నదర్ లింగమయ్యలు రంగమెక్కారు. సంప్రదాయ ఆచార వ్యవహారాల మధ్య జాతర ముగింపు ఘట్టాలను నిర్వహించారు. ఈ దృశ్యాలను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు జనసంద్రమయ్యాయి.

**సంప్రదాయానికి ప్రతీకగా ఉత్సవాలు**

దుర్గమ్మ మహాజాతర సదాశివపేట ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచింది. పండుగ సందర్భంగా పట్టణంలో ఎటుచూసినా భక్తుల సందడి కనిపించింది. మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

**బోనాల జాతరలో ప్రత్యేక ఆకర్షణగా తూర్పు జయప్రకాష్ రెడ్డి**

సదాశివపేట దుర్గమ్మ బోనాల ఉత్సవాల్లో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాష్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉత్సవాల్లో పాల్గొన్న ఆయన భక్తులకు అభివాదం చేస్తూ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా చిన్నగా స్టెప్పులు వేయడంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. ఆయనతో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు మహిళలు, యువకులు ఉత్సాహం చూపించారు. మాజీ ఎమ్మెల్యే చుట్టూ అభిమానులు, భక్తులు పెద్ద సంఖ్యలో చేరడంతో జాతరలో ప్రత్యేక సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎర్ర నాగరాజు, సభ్యులు ఎర్ర రమేష్ గౌడ్, కనిగిరి శంకర్ గౌడ్, ఎర్ర భగవాన్ గౌడ్, ఎర్ర నరసింహ గౌడ్, ఎర్ర వీరేందర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు చింత సాయి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా క్రిస్టియన్ మైనారిటీ దరఖాస్తుదారులకు ఆహ్వానం



మెదక్ (ప్రజా జ్యోతి ) మెదక్ జిల్లా క్రిస్టియన్ మైనారిటీలు దరఖాస్తులు ఆన్లైన్లో నమోదు చేసుకొని దరఖాస్తు చేసిన హార్డ్ కాపీలు కార్యాలయంలో సబ్మిట్ చేయాలి మెదక్ జిల్లాలోని క్రిస్టియన్ మైనారిటీకి చెందిన అర్హులైన మరియు ఆసక్తి గల క్రిస్టియన్ దరఖాస్తుదారులు ఆన్లైన్ వెబ్సైట్ "శిఎఎఎం.ఎన్నస్న.స్రశిజ.అఆ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు తమ దరఖాస్తుతో పాటు అర్హత పత్రాలను జిల్లా మైనార్టీ ఆఫీస్, మెదక్ యందు సమర్పించాలని జిల్లా మైనార్టీ శాఖ అధికారి కే. ఉపేందర్ తెలిపారు.

ముఖ్యమైన వివరాలు:

చివరి తేదీ: 11-08-2026 సాయంత్రం 5.00 గంటలలోపు.

**గమనిక:** నిర్ణీత గడువులోగా పత్రాలు సమర్పించని యెడల దరఖాస్తు తిరస్కరించబడుతుంది. దరఖాస్తు సమర్పించిన పక్షంలో మీ యొక్క పథకం లబ్ధి చేకూరదు దరఖాస్తు తిరస్కరించబడుతుందనిఆయనతెలిపారు. వివరాలకు?సంప్రదించవలసిన ఫోన్ నంబర్: మరిన్ని వివరాల కోసం 9908306332 నంబర్ను సంప్రదించగలరని మైనార్టీ వెల్ఫేర్ అధికారి ఉపేందర్ కోరారు.

## పెప్పర్ స్ప్రేతో మహిళపై దాడి చేసి బంగారు పుస్తెల తాడు అపహరణ

### 24 గంటల్లో కేసు ఛేదించిన సదాశివపేట పోలీసులు




**సదాశివపేట, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం వెల్టూరు గ్రామ శివారులో మహిళపై పెప్పర్ స్ప్రే చల్లి మూడు తులాల బంగారు పుస్తెల తాడును దోచుకున్న కేసును సదాశివపేట పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేదించారు. ఈ కేసులో భార్యాభర్తలను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి బంగారు పుస్తెల తాడుతో పాటు పెప్పర్ స్ప్రేను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆగస్టు 5న సదాశివపేట పట్టణంలోని చాకలి కేరీలో ఉన్న కల్లుదుకాణం వద్ద మల్లమ్మతో పరిచయం పెంచుకున్న నిందితులు, మార్కెట్ నుంచి ఇంటి వద్ద దింపుతామని నమ్మించి ద్విచక్రవాహనంపై తీసుకెళ్లారు. అనంతరం వెల్టూరు గ్రామ శివారుకు చేరుకున్న తర్వాత మహిళపై పెప్పర్ స్ప్రే చల్లి దాడి చేసి, ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెల తాడును అపహరించి పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సదాశివపేట పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టి, సాంకేతిక ఆధారాలు మరియు సమాచారంతో 24 గంటల్లోనే నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మునిపల్లి మండలం గోపాలరం గ్రామానికి చెందిన కొత్తగోళ్ల బాబు మరియు అతని భార్య కవిత ఈ ఘటనకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. వారి వద్ద నుంచి అపహరించిన బంగారు పుస్తెల తాడుతో పాటు పెప్పర్ స్ప్రేను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించినట్లు పోలీసులు వెల్లడించారు.

## దొంతిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 07:** శివ్వంపేట మండలం దొంతి గ్రామంలోని అంగన్వాడీ-3 కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ భవనగారి శ్రీనివాస్ మాట్లాడుతూ..తల్లిపాల విశిష్టతను వివరించారు.శిశువులకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని,ప్రతి తల్లి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అనంతరం అంగన్వాడీ విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో అంగన్వాడీ నిర్వాహకురాలు సైమా,వార్డు సభ్యులు చుక్క శ్రీనివాస్,దయానంద్,నర్సింలు,శ్రీకాంత్,భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయ తెలంగాణకు కవితే రథసారథి

టీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి దయాకర్ రెడ్డ
సామాజిక సంకల్ప సభ ఘనవిజయం
కవిత అక్క సందేశం రాజకీయ పార్టీ లో దాడ పుట్టుస్తోంది
బైపాస్ రోడ్డు, రాజీవ్ పార్క్ పనుల్లో నాణ్యత లోపం
అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే పిర్యాదు చేసిన పట్టించుకొని కలెక్టర్



**సంగారెడ్డి, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)** తెలంగాణలో సామాజిక న్యాయం సాధించగల నాయకత్వం తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితదేనని తెలంగాణ రక్షణ సేన సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి దయాకర్ రెడ్డి అన్నారు. గురువారం సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ ఘనవిజయంసాధించిందని, ఆ సభలో కవిత చేసిన ప్రసంగం ప్రతి వర్గాన్నీ ఆలోచింపజేసిందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన దయాకర్ రెడ్డి, గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకున్నాయని ఆరోపించారు. సామాజిక న్యాయం కోసం స్పష్టమైన సంకల్పంతో ముందుకు సాగుతున్న నాయకురాలు కవిత మాత్రమేనని ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు. సభ విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ముఖ్యంగా రూ.12 కోట్లతో చేపడుతున్న బైపాస్ రోడ్డు నిర్మాణం, రూ.3 కోట్లతో చేపడుతున్న రాజీవ్ పార్క్ అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించిందనిఆరోపించారు. 100 అడుగుల వెడల్పుతో నిర్మించాల్సిన బైపాస్ రోడ్డును 80 అడుగులకే పరిమితం చేస్తున్నారని, రోడ్డులో డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ వంటి మౌలిక సదుపాయాలు కనిపించడం లేదన్నారు. అభివృద్ధి పనుల్లో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని, జిల్లా కలెక్టర్ వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ అండతో నాసిరకం పనులు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని, ప్రజాప్రతినిధులు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. రాజీవ్ పార్క్ అభివృద్ధి పనుల అంచనాలను రూ.3 కోట్ల నుంచి రూ.6 కోట్లకు పెంచి కూడా నాణ్యతలేని పనులు చేపడుతున్నారని ఆరోపించిన దయాకర్ రెడ్డి, ప్రణాళిక లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజల్లో ప్రభుత్వంపై అసంతృప్తి పెరుగుతోందన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో పలు అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, పబ్లిసిటీ బోర్డుల ద్వారా రావాల్సిన ఆదాయాన్ని వసూలు చేయకుండా లక్షల రూపాయల బకాయిలు పేరుకుపోయాయని అన్నారు. దీనిపై కూడా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

దేశంలో ఏ రాజకీయ పార్టీ నిర్వహించని స్థాయిలో సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభను విజయవంతంగా నిర్వహించామని, అన్ని వర్గాలకు సమాన న్యాయం చేయాలనే కవిత సంకల్పానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభించిందని పేర్కొన్నారు.

# కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు భరోసా



**మెదక్ (ప్రజా జ్యోతి) రామాంపేట మండల్** తెలంగాణ ప్రజల విశ్వాసం బీఆర్ఎస్‌పైనే ఉందని, రాబోయే ఎన్నికల్లో పార్టీ ఘనవిజయం సాధించి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఖాయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. రామాయంపేట మండలం సుత్తారిపల్లి గ్రామానికి చెందిన సుమారు 50 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఆయనను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కంఠరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. "కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు భరోసా.. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. కేసీఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు నాయకత్వంలో ప్రతి గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, కార్యకర్తలే పార్టీకి నిజమైన బలమని పేర్కొన్నారు. పార్టీ జెండా కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం సుత్తారిపల్లి నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన కంఠరెడ్డి తిరుపతిరెడ్డి వారి అభిప్రాయాలను తెలుసుకుని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేసి విజయానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మండల మాజీ రైతుబంధు అధ్యక్షుడు బానప్పగారి నర్సారెడ్డి, మాజీ ఎంపీటీసీ బిక్షపతి, మెదక్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాణిక్యరెడ్డి, నాయకులు సంతోష్‌రెడ్డి, నాగరాజు, జయరాంరెడ్డి, ఏర్పుల స్వామి, అక్కల స్వామి, పులిమామిడి ఏసు, దాకుల సత్తయ్య, సిద్ధ రాములు,ఆర్సి నర్సింలు, స్వామి అంజయ్య, దేవారం రాగి అంజయ్య, పి. స్వామి, వార్డు సభ్యుడు స్వామి దయాకర్, పి. పోచయ్య, శ్రీశైలం, ఆర్పి ఈశ్వర్, రమేష్, సత్తయ్యతో పాటు పెద్ద కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాతుర్ గ్రామంలో గత నెలలో జరిగిన దొంగతనం కేసులో నిందితుడిని పట్టుకుని దొంగలించిన సొత్తుని స్వాదీన పర్చుకోవడం జరిగింది



మెదక్ (ప్రజా జ్యోతి ) మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్
ఈ రోజు ఉదయం ఎశీఎఎశీయఅజూఖశ్రీశ్రీఎ లో వాహనాల తనికి నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి అనుమానస్పదంగా తిరుగుతుంటే అట్టి వ్యక్తి ని పట్టుకుని తనికి చేయగా అతని వద్ద నగదు మరియు బంగారం దొరికింది అట్టి వ్యక్తిని విచారించగ పాతుర్ గ్రామంలో ఒ ఫరీదపూర్ గ్రామంలో కూడా దొంగ తనం చేసినట్లు ఒప్పుకున్నాడు , అతని పేరు పత్రి మధు తండ్రి కిష్టయ్య వయస్సు 33 కులం రాజ మాల, వృత్తి కూలి అడ్రసు సీత నగర్ పాపన్నపేట మండలం గతంలో కూడా అనేక దొంగతనం కేసుల్లో జైలు కి పోయి రావడం జరిగింది. అతని వద్ద నుండి దొంగలించిన సొత్తుని స్వాదీన పర్చుకుని మేదక్ రూరల్ కృష్ణమూర్తి సర్ గారి సూచన మేర కి మెదక్ రూరల్ నిందితుడిని రేమండ్ కి తరలించడం జరిగింది.

## బరి తెగించిన విద్యాసంస్థలు

**హైదరాబాద్ :** ఇది మామూలు మోసం కాదు. వాళ్లు మామూలు వ్యక్తులు కాదు. చేసిన పన్నాగం అంతకుమించిన స్థాయిలో ఉంది. వాళ్ళు ఏకంగా హైడ్రా రంగనాథ్ కే టోపీ పెట్టారు. హైదరాబాద్ నగరంలో ఆక్రమణలు లేకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను ఏర్పాటు చేసింది.. దీని ద్వారా చెరువులను.. కుంటలను.. నాలాలాను కాపాడే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో హైడ్రా వ్యవస్థ అత్యంత దూకుడుగా పని చేస్తోంది. ఇది మామూలు మోసం కాదు. వాళ్లు మామూలు వ్యక్తులు కాదు. చేసిన పన్నాగం అంతకుమించిన స్థాయిలో ఉంది. వాళ్ళు ఏకంగా హైడ్రా రంగనాథ్ కే టోపీ పెట్టారు. హైదరాబాద్ నగరంలో ఆక్రమణలు లేకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను ఏర్పాటు చేసింది.. దీని ద్వారా చెరువులను.. కుంటలను.. నాలాలాను కాపాడే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో హైడ్రా వ్యవస్థ అత్యంత దూకుడుగా పని చేస్తోంది. హైడ్రా కమిషనర్ గా రంగనాథ్ ఆక్రమణల విషయంలో ఉక్కు పాదం మోపుతున్నారు. ఏ మాత్రం దాన్ని కడుగు వేయకుండా ఆక్రమణలను పడగొడుతున్నారు. చెరువులను కాపాడుతున్నారు. ప్రకృతి వనరులను సంరక్షిస్తున్నారు. హైడ్రా రంగనాథ్ చేస్తున్న మంచి పనులను కొంతమంది జీర్ణించుకోలేకపోతున్నారు. అక్రమార్కులు కోర్టులలో పిటిషన్లు దాఖలు చేసి.. ఆయన కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారు. ప్రభుత్వ లక్ష్యం మీద నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. అక్రమార్కుల వ్యవహార శైలి ఇలా ఉంటే.. కార్పొరేట్ కాలేజీ నిర్వాహకుల తీరు మరో విధంగా ఉంది. వీరు ఏకంగా ఫైర్ ఎన్ఓసిపై రంగనాథ్ కే టోపీ పెట్టారు. సంతకాలు ఫోర్జరీ చేశారు. ఏకంగా ఇంటర్ బోర్డుకు సబ్మిట్ చేశారు. అధికారులు సంతకం ఫోర్జరీ జరిగిందని విచారణలో గుర్తించారు. ఆ ఎనిమిది కాలేజీలకు సంబంధించిన గుర్తింపును రద్దు చేయాలని ఇంటర్ బోర్డుకు ఇప్పటికే ఫిర్యాదు అందింది. హైడ్రా అడిషనల్ డైరెక్టర్ 8 కాలేజీ ల మీద లేక్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

బర్కత్పురా ప్రాంతానికి చెందిన హైందవి జూనియర్ కాలేజీ.. ఎస్ ఆర్ నగర్ కు చెందిన రేసోనన్స్ జూనియర్ కాలేజీ.. మెహదీపట్నం కి చెందిన ప్రియాంక జూనియర్ కాలేజీ.. విద్యానగర్ ప్రాంతానికి